REGD. NO. M 3152

30-1-53 శుక్రవారం

వెంకటగిరిలో వాంఛూ కారుపై రాళ్ళ వర్షం!

ESTD: 1930

జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

సంపుటి 25	మేనేజింగ్ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి	సంచిక 5

మద్రాసును కూవంనది సరిహద్దుగా విభజించి ఆంధ్రలో చేర్చవలసిందిగా కోరారు.

బెజ్వాడాల్లాంటి పన్నులవల్లంగా సుమారు 7 కోట్ల రూపాయలు సిటీలో ఖర్చు వ్వదని, అందులో ఎక్కువభాగం ఆంధ్రులు చెల్లించేదని అది పోగొట్టుకోవడం భావ్యం గాదని నివేదికలో తెలిపారు.

ప్రాక్తనికంగా ఉన్నతస్థితిలోవున్న కోయంబత్తూరు, మధుర, తిరుచి, కరైకుడి, సేలం లాంటి తమిళనగరాలను కూడా దర్శిస్తే ఆంధ్రపట్టణాలు ఎంత వెనుకబడివుండేది తెలిసి వుండేదని ప్రజాపరిషత్తు వాంఛూను కోరింది.

మద్రాసులేని ఆంధ్రరాష్ట్రం ఆర్థికంగా బలపడ లేకలదని, మద్రాసును ఆంధ్రలో ఒకభాగంగా చేర్చితే ఆర్థికస్వాస్థ్యం చేకూర గలదనే అభిప్రాయాన్ని ప్రజాపరిషత్తు వ్యక్తం చేసింది. ప్రకాశంపంతులుగారి నివేదికలోని అంశాలకు తమ ఆమోదాన్నిగూడా తెలియ చేసింది.

మద్రాసులో రెండురాజధానులు వుండడం ఎలా సాధ్యం అని వాంఛూగారు వెంకటరంగయ్యగారిని ప్రశ్నించగా, మద్రాసును రెండు భాగాలుచేసి, ఆంధ్రరాష్ట్రమునకు కూవమ్ నదిని దక్షిణ సరిహద్దుగా నిర్ణయించాలని జవాబుచెప్పారు. సిమ్లా రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు రాజధానిగావుంటున్న విషయం వెంకటరంగయ్యగారు గుర్తుకుతెచ్చారు. ఇదీ గాకుంటే ఆంధ్రరాజధానిమాత్రమే మద్రా

దాదాపు ఒక శతాబ్దంపాటు వుమ్మడి రాజధానిగావున్న మద్రాసును కనీసం తాత్కాలికంగానైనా ఆంధ్రరాజధానిగా వుపయోగించుకోనివ్వవలసిందని, ఇండియా ప్రభుత్వం దానికి అంగీకరించనట్లయితే, రాయలసీమ వాసులకు అందుబాటుగా, అంగీకారయుతంగా వుండునట్లు, నెల్లూరులో రాజధాని ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు. ఇతర ఆంధ్ర పట్టణాలలోలేని, నెల్లూరులోవున్న ప్రత్యేక సౌకర్యాలను, అవకాశాలనుగూర్చి ఈ నివేదికలో వివరంగా తెలియచెయ్యబడింది.

విశాలాంధ్ర ఏర్పడనివ్వండి!

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ తరఫున ఛైర్మన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు మెమోరాండం సమర్పించారు.

చారిత్రక సత్యాలను విస్మరిస్తేతప్ప, మద్రాసుతో ఆంధ్రు లనాది సంబంధాన్ని త్రోసి వేయలేరని, మనుషులు, ధనం, సంస్కృతి, వ్యాపారరీత్యా నగర అభివృద్ధికి ప్రథమంలో దోహదమిచ్చినవారు ఆంధ్రులేఅయినా, అది తమకే కావాలని కోరడంలేదని, సమష్టికృషితో అభివృద్ధిచెందిన మద్రాసును, కాస్మాపాలి టన్ నగరంగానే నిలుపనివ్వవలెనని ... తెలియ ప్రత్యేకరాష్ట్రంగాచేయడమే ... చేశారు.

ఆంధ్రరాజధా... రిత్రకంగా, సాంస్కృ... గా కభాగోళికంగాకూడా తిక పరం ...

కమ్యూనిస్టుల దౌర్జన్యచర్య

తాత్కాలిక రాజధానిగా వుపయోగపడే గల పట్టణాన్ని నిర్ణయించడంలో, తెలుగు దేశంలో పర్యటిస్తున్న న్యాయమూర్తి కైలాస నాథ్ వాంఛూ, 25 తేదీ మద్రాసు మెయిలులో నెల్లూరువచ్చారు. మెయిల్ ఆగవలసిన సమయం అర్ధరాత్రిఅయినా, చలి దుర్భరంగావున్నా, రాత్రి 3 గంటలకు వందలకొద్ది ప్రజలు స్టేషను చేరారు. ఆంధ్రరాజధాని మద్రాసు గావాలని వారు, వనితలు కూడా - చేరి పెద్దగా నినాదాలిస్తూ, పూర్ణంగా సంసిద్ధమయ్యారు గాని, పోలీసు బందోబస్తు ఎక్కువగా వున్నందున ఎలాంటి గలభా జరుగలేదు. కాని, కమ్యూనిస్టులచే ఒక కనిగిరి విద్యార్థిమాత్రం గాయపరచబడ్డాడు. కమ్యూనిస్టులు గ్రామాలనుండికూడా తమ పార్టీవారిని రప్పించుకున్నారు. ఇరువర్గాలు కూడా కర్రలతో కలెక్టరాఫీసువద్ద తయారయ్యాయి. కాని పాపం! కమ్యూనిస్టు శాసనసభ్యులకు, నాయకులకు కలెక్టరాఫీసులోకి పోయి వాంఛూను కలుసుకొనుటకు, బయటపడుటకు పోలీస్ సహాయం కావలసివచ్చిందట!

వాంఛూకు నివేదికలు సమర్పించిన సంస్థ

నెల్లూరులో జస్టిస్ వాంఛూకు వివిధ సంఘాల నివేదికలు

ప్రాయబడ్డ అట్టలతో ప్రజాపరిషత్తువారు, విజయవాడ గావాలని కమ్యూనిస్టులు కొందరు వచ్చారు. ఇరు వర్గాల వాదోపవాదాలతో పూర్ణబలంతో, ఒకరిపై ఒకరు రాళ్ళు విసుర్లుగా వలెగుదిరి దెబ్బలు తగిలాయి.

వాంఛూగారు తెల్లవారేవరకు రానవచ్చిన స్పెషల్ రైలుబోగీలోనే వుండిపోయారు, కాని స్టేషనులోకిరి ప్రజలు వారి పైలాగా పై రాళ్ళురువ్వగా, వారు బయటకువచ్చి సమస్య

లతో మునిసిపాలిటీ, జిల్లా కాంగ్రెస్ సంఘం, ఆంధ్రప్రజాపరిషత్తు స్థానికశాఖ, వివిధసంస్థలకుచెందిన మహిళలు, న్యాయవాద సంఘం వున్నవి. వీరుగాక చాలమంది వ్యక్తులు కూడా తమతమ అభిప్రాయాలను వ్యక్తపరచారు.

అందరుకూడా మద్రాసుపై ఆంధ్రులకు హక్కువున్నదని, దానిని కనీసం ఛీఫ్ కమిషనర్ రాష్ట్రంచేయాలని సూచించారు. ప్రజాపరి

సులోవుంచి, అనేక పెద్ద పట్టణాలు ... తమిళులకే తేరోవచోట రాజధాని ఏర్పాటుచేసు కోమని చెప్పుట వుచితమని వెంకటరంగయ్య గారు సూచించినట్లు తెలుస్తున్నది.

విశేషంలాంటి నెల్లూరుంది!

శ్రీమతి డాక్టరు మాథ్యూస్, పొణకా కనకమ్మ, ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, డాక్టరు లక్ష్మీ, అల్లాడి అన్నపూర్ణమ్మ, పొణకా వసుంధర, సి. వి. లక్ష్మీరెడ్డి, సూరీనారాయుడు, అన్సారీ సతీమణి, సైదా సుశీలమ్మగారల సంతకాలతో వివిధ మహిళాసంస్థల ప్రాతినిధ్యంగా ఒక నివేదిక సమర్పించబడింది.

నెల్లూరు తగివుందని, మంచినీళ్ళు, ఆరోగ్యం, పారిశుధ్యాలతోను సముద్రతీర వ్యాపారాభివృద్ధికిగూడా - దుగరాజపట్నం కృష్ణపట్నం రేవులను అభివృద్ధిపరచుకుంటే - అవకాశముందని నివేదించారు.

సమర్థనీయమైన పరిపాలనను కుంటుపరుస్తుంది కాబట్టి వివిధ ప్రభుత్వశాఖలను వివిధ పట్టణాలలో వుంచుటను వ్యతిరేకిస్తూ అభిప్రాయాన్ని తెలియచేశారు.

అభివృద్ధి పథకాలను వెనుకకుపెట్టి, 10, 15 కోట్లు క్రొత్తరాజధాని నిర్మాణంపై వ్యయ

● కొరవ 8 పేజీలో

మరెచ్చటా జరుగనివిధంగా నెల్లూరులో దుస్సంఘటనలు

రించి, అందరిని వుపయోగం చూడగలవని ప్రశాంతంగా వెళ్ళిపోవలసిందిగా విజ్ఞప్తిచేసినమీదట వెళ్ళిపోయారు.

రాత్రి స్టేషనులో కమ్యూనిస్టులు జరిపిన దౌర్జన్యాన్నిగూర్చి అప్పటికప్పుడే ప్రజాపరిషత్తువారు టపును, కోర్టువారు వగైరా ప్రజలు అన్నిటికి తీరులో తిరిగి చెప్పారు.

ఉదయం వాంఛూ స్టేషనునుంచి బయలుదేరి, పది గంటలవరకు టపుగాలోని ముఖ్య ప్రదేశాలను, భవనాలను పరిశీలించారు. వర్ధమిస్తు, ప్రభుత్వ భవనాలు, హాస్పిటల్బిల్డింగ్సు, ధర్మవరస్టేషను, బొంబాయి రోడ్డు వాంఛూ చూచినవాటిలో వున్నవి.

పదిగంటలమీదట కలెక్టరాఫీసులో వివిధ సంఘాలు సమర్పించిన నివేదికలను, పలువురు వ్యక్తులు తెలిపిచ్చిన అభిప్రాయాలను వాంఛూగారు విన్నారు.

ఇక్కడకూడా, ఆశీనులుండు రెండు మూడు వేలమంది ప్రజలు-మద్రాసు కావాలనే

వత్తువారుమాత్రం మద్రాసునుచీల్చరాదని సలహా యిచ్చారు. కార్ అసోసియేషను మహిళలు, మునిసిపాలిటీలు ఆంధ్రరాష్ట్ర శాశ్వతరాజధాని నిర్ణయంజరిగేటప్పుడు, అన్ని సౌకర్యాలువున్న నెల్లూరుపట్టణాన్ని దృష్టిలోపెట్టుకోవలసిందిగా కోరారు.

ఆయా సంఘాలిచ్చిన నివేదికల సారాంశాన్ని దిగువ యిస్తున్నాము.

మద్రాసు మాది!

ప్రజాసోషలిస్టుపార్టీ, హిందూమహాసభ వగైరా పదుకొల్లు సంఘాలతరఫున ప్రజాపరిషత్తువారు తయారుచేసిన నివేదికను ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారు వాంఛూకు సమర్పించారు.

మద్రాసుతోకూడిన ఆంధ్రరాష్ట్రమే ఆంధ్రులధ్యేయమని, మద్రాసులేని ఆంధ్రరాష్ట్రం కమ్యూనిస్టుల అరాచకానికి నిలయం కాగలదని నివేదికలో వివరించారు.

నీతోటె వుంటాను నాయుడుబావా!
నీమాటె యింటాను నాయుడుబావా!!

శ్రీ నండూరి వెంకటసుబ్బరావుగారి యెంకిపాటలు కేవలం ప్రేమగీతలుకావు. యీ పాటలలో మానవవిజ్ఞానం, ప్రాచీన భారతసంస్కృతి తొణికిసలాడుతుంటుంది. యెంకిపాటల్లో కొత్తదనం వుంది, ఒకప్రత్యేకతవుంది. వీటిని పాడుతుంటే అనన్యమైన ఆనందముంది. అదే ఆనందం - ప్రత్యేకత - క్రొత్తదనమేగాదు ఆరోగ్యం - బలంగూడా వున్నది - మా నేతిమిఠాయిలోని ప్రతి అణువునందు.

చంద్రికళ	- శేరు రు	1-0-0
అగ్‌బరీ	- ..	1-0-0
దర్‌బేష్	- ..	1-0-0

ఎంతకాలం వుంచినా చెడనిది మా నేతిమిఠాయి. అచ్చం నేతితో తయారు చేయబడును. 10 సేర్లకు పైన ఆర్డరు యిచ్చినవారికి రైలుపార్సిలుద్వారా పంపగలము. ఖరీదు ముందుగా పంపాలె.

శ్రీ రమణ నేతిమిఠాయిస్టాల్
(లోగనాథం & సన్సు ఎదుట) ట్రంకురోడ్డు—నెల్లూరు.

పల్లెటూళ్లు

జగదేవిపేట, కాగొల్లపాడు, అన్నంగి, మోమిడి, పెనుబల్లి పంచాయితీ ఎన్నికలు—బుచ్చి ఆసుపత్రి—వింజమూరు ఎన్నిక నిలుపుదల—వెంకటగిరిలో మునిరత్నంగారి చిత్ర పటావిష్కరణం—ఇందుకూరుపేట త్యాగరాజోత్సవం

మోమిడి ఎన్నిక

23 తేదీ జరగబోయిన పంచాయితీ ఎన్నికలో అధ్యక్షులుగా శ్రీ తేమారెడ్డి రామచంద్రారెడ్డిగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులు:- కోడూరు సుబ్బరామరెడ్డి, తిరుమూరు రంగారెడ్డి, నాగారెడ్డి సుబ్బరామరెడ్డి, సాధు వెంకట్రామయ్య, పి. సుబ్బరామాచారి, నెల్లిపూడి పెదవెంకటసుబ్బయ్యగారలు.

—కొండమాచార్యులు.

కాగొల్లపాడు ప్రెసిడెంటు

జిల్లాలో ప్రథమ పంచాయితీ అధ్యక్షుడుగా రావుసాహెబ్ జక్కా పట్టాభిరామరెడ్డిగారు పోటీ ప్రసక్తి లేకుండా ఎన్నికో... వీరి ఆస్థానంలో అన్నికలు నిత్యమై... సమించి నృత్యం సల్పుతుండడం మా కొనకేరు.

—ఆస్థానకవి ఆదెయ్య

అన్నంగి పంచాయితీ

21 తేదీ జరిగిన అన్నంగి పంచాయితీబోర్డు ఎన్నికలో రావిపాటి అంకమ్మచౌదరి (కృషికార్ లోక్‌పార్టీ) అత్యధిక మెజారిటీతో యెన్నికయ్యాడు. అన్నాబత్తిన రామసుబ్బయ్య, బలజాల రామసుబ్బయ్య, బత్తుల వెంకటసుబ్బయ్య రావిపాటి పేరయ్య, రావిపాటి వెంకటసుబ్బయ్య, తిప్పగుడిసె వెంకటస్వామిగారలు సభ్యులుగా పోటీలేకుండా ఎన్నికైనారు.

—లక్ష్మీనారాయణరావు.

జగదేవిపేట పంచాయితీ

ధూం, ధాం లేసిన ప్రెసిడెంటు ఎన్నిక ప్రజానురంజకుడైన బొల్లి రామకృష్ణమనాయుడ్ని ఏకగ్రీవంగా ఎన్నుకోడంతో అంతా చల్లబడి పోయింది. సరసతవుంటే చదువెందుకయ్యా!

—పుట్టా బలరామరెడ్డి

వింజమూరు ఎన్నిక

21 తేది జరుగవలసిన పంచాయితీబోర్డు యెన్నిక గందరగోళంతో వాయిదా పడింది. శాసనసభ ఎన్నికలోని యిరువర్గాలు ఈ ఎన్నికలోకూడా తలెత్తి తగాదాలడ్డ ఫలితంగా ఎన్నిక జరగలేదని తెలుస్తున్నది. శాసనసభ్యుడు రామయ్యచౌదరిగూడా వుండినాడట. వివరాలు తెలియలేదు.

పెనుబల్లి పంచాయితీ

ఎన్నికముందు వాతావరణం కొంత గందరగోళంగా వుండినా, ఎన్నిక ప్రశాంతంగా జరిగిపోయింది. శ్రీ దొడ్ల వెంకటరమణారెడ్డి అధ్యక్షుడుగా; రెబ్బా రెడ్డి రమణారెడ్డి, నీలకరెడ్డి కోదండరామిరెడ్డి, పొర్లకట్ల శేషయ్య, కొండా శేషురెడ్డి, తిరుమూరు వెంకటేశయ్య, కల్ల గోపాలయ్యగారలు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ఎన్నికలలో యిరువర్గాలు పోటీలు చేసుకున్నా, ఎన్నిక అనంతరం అందరూ కలసి గ్రామాభ్యుదయానికి పాటుబడగలరని ఆశిస్తాను.

—గ్రామస్తుడు.

తాటిపర్తి యువసంఘం

యువజన సేవాసంఘ సమావేశం 19 తేదీ అడిగోపుల కొండయ్యగారి అధ్యక్షతన జరిగింది. పలువురు విద్యమత్త్వాన్ని గూర్చి, కట్టుబాట్లను గూర్చి ఉపన్యసించారు. క్రొత్త సంవత్సరానికి దుర్గ సుబ్బారెడ్డిగారిని అధ్యక్షులుగా, అడిగోపుల బలరామయ్యను కార్యదర్శిగా యెన్నుకొన్నారు.

—కే. వి.

వెంకటగిరి ఆవిష్కరణ

శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో స్వర్గీయ గామిశెట్టి మునిరత్నంశెట్టిగారి ఛాయాపటాన్ని, 10 తేది జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెన్నేలకంటి రాఘవయ్యగారు ఆవిష్కరించిరి. సభకు శ్రీ కె. యల్. నారాయణరావుగారు అధ్యక్షతవహించిరి. రాఘవయ్యగారు మునిరత్నం నిరాడంబరజీవియని, నిత్యఖద్దరుధారియని, గుప్తదాతయని శ్లాఘించిరి. శాసనసభ్యుడు వెంకటస్వామిరెడ్డి, చీర్ల గురునాథం, కందాళ్ల శివయ్య, టి. చంద్రశేఖరం, వాకాటి సంజీవిశెట్టి, సి. వీరాస్వామి, పద్మనాభశెట్టి ప్రభృతులు మునిరత్నంగారి గుణగణాలను గూర్చి ముచ్చటించిరి.

—కే. వి.

ఇందుకూరుపేట

త్యాగరాజోత్సవాలు 10 తేదినుండి వారంరోజులు జరిగినవి. సుప్రసిద్ధ లేడియో గాయకులు బంద్లమూడి వి. రామనాథశర్మ, మణిఅయ్యర్ గారల గానం కర్ణపేయంగా వుండి, వేలకొలది ప్రజల నాకర్షించింది.

—కే. వి.

సోమశిలవద్ద డాం

అవసరాన్ని రంగాగారు గూడా గుర్తించారు

సోమశిలవద్ద డాం నిర్మాణం గాకుంటె పెన్నకు దక్షిణ తాలూకాలు శాశ్వతక్షామప్రాంతంగా వుండిపోవలసి వస్తుందని మొన్న రంగాగారు నెల్లూరు వచ్చినపుడు వారితో విశదీకరించగా, డాం నిర్మాణ అవసరాన్ని అంగీకరిస్తూ, ముంపు ఎక్కువ లేకుండా డాం నిర్మించవచ్చునని, దీనిని గురించిన వివరం ఢిల్లీలో విచారించి, తగిన సహాయం చేయగలనని చెప్పిరి.

బుచ్చి ఆసుపత్రి

20 ఏండ్లనాడు నూకలపాటి రామమ్మగారి పేరుతో ఒక వార్డు కట్టబడి రోగులకు ఉపకరిస్తున్నది. కాని అది రిపేరులేక, చివరకు సున్నం వేయడానికిగూడ నోచుకోక శిథిలమగుచున్నది. జిల్లాబోర్డువారు ఆవార్డు చట్టరీత్యా మాకు సంక్రమించలేదంటారట. ఆ దస్తావేజునిమిత్తం గూడ 100 రూపాయలు శాంక్షన్ చేసిందట గాని అది కార్యాచరణకు రాలేదు. జిల్లాబోర్డు ఆస్తిఅగు ఆస్పత్రి ఆవరణంలో యితరవ్యక్తులు వార్డుకట్టించి యిచ్చినపుడు ప్రత్యేకంగా స్వాధీనపెట్టవలసిన అవసరంలేదేమో. ఒకటేవున్నను 12 సం॥ దాటినప్పుడు యింకా దానిమీద వ్యవహారకాండ వున్నదనుకోవడం పొరపాటు. స్వాతంత్ర్యవాదులకిది (యిప్పటికైనా) తీసికోంతే.

ఏదియెట్లున్నా ముందుదాన్ని రిపేరుచేయించి సున్నంకొట్టించి యివ్వవలసినదిగా కొనకూరు బలరామరెడ్డిగారిని కోరుచున్నాము.

కొర్ల వెంకటవరప్పారెడ్డిగారు 20 వేలతో ఒక భవనాన్ని నిర్మించియివ్వడానికి ఉద్దేశించి ప్లాను తయారుచేయించి జిల్లాబోర్డుకు పంపబడినదట. అయినంతా అనుమతించబడలేదు, ఇట్లాటివి వెంటవెంటనే జరుగవలసియుంటవి. కాలేకయాలోజన్న ఉద్దేశం తప్పులేకుండాపోవచ్చును. తీరామున్న అవకాశం తప్పక అంగవిండేవచ్చును. ప్రెసిడెంటు వెంకురామానాయుడుగారు శ్రద్ధవహించి వెంటనే పనిజరిగేట్టు చేయుగాకయని కోరుచున్నాము.

కసుమర్తిపాడు

పంచాయితీబోర్డుకు జరిగిన ఎన్నికలలో శ్రీ పల్లంరెడ్డి పాలిశ్చంద్రారెడ్డిగారు అధ్యక్షులుగా; వాసా యానాదిరెడ్డి, పొన్నలోలు వెంకటరమణారెడ్డి, పర్వాభోట్ల రాధాకృష్ణయ్య, రమణయ్య, చెమడుగుంట వెంకటసుబ్బయ్య, పొలర్వ గ్యామయ్యలు గారలు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

—కే. వి.

యేసుక్రీస్తు రక్షకుడని
అనేక దేశముల యందలి
ప్రజలుకోట్లకొలదిగానమ్ముచున్నారు
ఎందుకో! నీకు తెలియునా?

యేసుక్రీస్తుకున్న ఐదు ప్రాముఖ్య లక్షణము లేవనగా!

(1) కన్యకయందు అద్భుతముగా పుట్టెను.
(2) సమస్త విషయములలో మనవలెనే శోధింపబడినను పాపములేనివాడుగా ఉండెను.
(3) అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చెను.
(4) మరణభయముచేత దాస్యమునకులోబడిన మనలను విడిపించుటకు మృతులలోనుండి లేచెను.
(5) తనద్వారాదేవునియొద్దకు వచ్చువారిపక్షమున విజ్ఞాపనముచేయుటకు నిరంతరముజీవించుచున్నాడు

యేసుక్రీస్తుప్రభువు జీవితచరిత్ర ఉత్తరప్రత్యుత్తరరీతి ఉచితముగా చదువుకొనుటకు
నీకు ఇప్పుడు గొప్ప తరుణము దొరికియున్నది. చదువుకొనగోరుచున్నావా? అలాగైన క్రింది అడ్రెసుకు వ్రాయుము.

జీవిత్ ప్రకాశ్ బోడి రామాయపట్టణము, నెల్లూరు జిల్లా

దీని విషయమైన ప్రశ్నలు మీకేమైన యుండినయెడల క్రింది అడ్రెసుకు వ్రాయుము.
The Roses, Kotagiri, Niligiris, Madurai Dist.,

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154754)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది.
ఆ వ్యాధినుండి మిమ్ములవిముక్తి చేస్తుంది
దిగులుపడవలదు. వారంమందు రు 7 లు.
బొమ్మా బిళేంద్ర
(బొమ్మా కొట్టం హోమియో) నెల్లూరు.

కస్తూరీదేవి విద్యాలయ సహాయార్థము

హైస్కూలు, ఇండస్ట్రియల్ స్కూలు సహాయార్థం స్వదేశీయగ్గిబిసను, ప్రముఖ సినిమానటుల నాట్యకళాప్రదర్శనములు, వివిధ వినోద ప్రదర్శనములు మున్నగు యేర్పాట్లు కృషిజరుగుతున్నది. వివరాలు మున్ముందు.

జమీన్‌రైతు

30—1—1953 :: శుక్రవారం
శ్రీ నందన, మాఘ బహుళ పాడ్యమి

మన అనైక్యత

న్యాయమూర్తి కైలాసనాథ వాంఛూ విచారణ నిన్నటికి పూర్తిఅయింది. వారంరోజులు ఆంధ్రదేశ సంచారంతోపాటు, మూడు వారాలలో శరవేగంతో పని పూర్తిచేశారు. వేయి రాయబారాలు, అయిదువేల నివేదికలు ఆయన స్వీకరించారు. ఇక ఒక సమగ్రమైన నివేదిక తయారుచేసి భారత ప్రభుత్వ చేతిలో పెట్టడమే మిగిలివుంది.

ఆంధ్రులలో ఏకాభిప్రాయం లేదని, ఏక నాయకత్వం లేదని, వాంఛూకు ఆంధ్రప్రజలు చాటారు.

మద్రాసు తమిళనాడులో ఒక భాగంగాదని చెప్పేవారెవరూగాని, మనిషిగాని మనకు కనబడుతున్నారా? ఎవరు రాయబారం పెట్టినా, నివేదిక సమర్పించినా, సభలు జరిపినా రెండు అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారా?

ఇక మన తెలుగుదేశంలో చూస్తే మద్రాసు విషయం పోనిచ్చినా, తక్కిన సమస్యల విషయంలో ఏగ్రామాని గ్రామం, ఏపట్టణాని పట్టణం, ఏమనిషి కామనిషి, పరస్పర విరుద్ధమైన సూచనలుయిచ్చి, మన అనైక్యతను ప్రదర్శించడం విచారకరం.

రాజధాని సమస్య మనం పట్టువిడువగా చెప్పినా, కేంద్రం ఏదోఒక నిర్ణయం చేస్తుంది. ఇప్పటివరకు కేంద్రప్రభుత్వ ధోరణిచూస్తే కొంతకాలమైనా మద్రాసులో ఆంధ్రరాజధాని వుంచుకొనే అవకాశం కలుగజేసేట్టుంది. ఆంధ్రలో ఆవిషయంలోమాత్రం— ఒక్క కమ్యూనిస్టుపార్టీతప్ప— తక్కిన అందరూ ఏకాభిప్రాయాన్నే వెలిబుచ్చారు.

ఇక మద్రాసు విషయంలో మనకు రావలసిన పరిహారం, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఎలక్ట్రిసిటీ స్కీములు మున్నగువాటి విషయంలో కూడా ఆంధ్రదేశానికి ఎంతో పరిహారం ముట్టవలసివుంది. చివరకు తమిళనాడు డబ్బుతో ఆంధ్రదేశాన్ని అభివృద్ధి పరచాలనే అభ్యాయానికి తమిళ నాయకులు దిగుతున్నారు.

కావున ఈ చివరి నిముషంలోనైనా ఈ సమస్యలు సమగ్రంగా పరిశీలించి, ఆంధ్రదేశానికి న్యాయం కలుగుటకు అందరూ ఏకాభిప్రాయంతో తగిన ఒత్తిడి తేవలసివుంది. రాజధాని విషయంలో చూపిన అనైక్యతనే, యిప్పుడూ ప్రదర్శిస్తే ఆంధ్రదేశం కోలుకోలేని నష్టానికి, కష్టానికి గురికావలసి వస్తుంది.

న్యాయమూర్తి వాంఛూ తమిళదేశంలోకూడా పర్యటించివుంటే, ఆంధ్రదేశం ఎంత వెనుకబడివుండేది స్పష్టమైవుండేది. ఇప్పుడైనా అన్నివిధాలా విస్మరించబడ్డ ఆంధ్రపురోభివృద్ధికి కేంద్రం తగిన విధంగా చేయూతనివ్వడం ధర్మం.

నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

లోక్‌పార్టీ సమావేశం

25 తేది జిల్లా లోక్‌పార్టీ కార్యకర్తలసభలో ఆచార్య రంగాగారు ప్రసంగించారు. కాంగ్రెస్‌లో లోక్‌పార్టీ విలీనమయ్యే విషయంలో జరిగినకృషి, రాష్ట్రకాంగ్రెస్ నాయకుల ధోరణి వివరించి ఇప్పట్లో కాంగ్రెస్‌లో కలిసే ఆలోచన లేదని స్పష్టంచేశారు. సభకు జిల్లాఅంతటినుంచి దాదాపు వందమంది కార్యకర్తలు వచ్చారు.

సభలో చేయబడ్డ తీర్మానాలలో, సోమశిలవద్ద డాం నిర్మించి నెల్లూరు దక్షిణ తాలూకాలకు పారుదలవసతి కల్పించవలెననేది ముఖ్యమైంది.

నెల్లూరులో వాంఛూ

(8 వ పేజీ తరువాత)

ఒకచోట కేంద్రీకృతంచేసేబదులు, వికేంద్రీకరణం చేయడం ఉత్తమమని (దేవాదాయాల శాఖ తిరుపతిలో; ఫిషరీస్ మచిలీపట్నంలో; కస్టమ్స్ విశాఖలో; పురావస్తు పరిశోధన అమరావతిలో; ఎక్సయిజు, సర్వే కమిషను బెజవాడలో; రోడ్డుట్రాఫిక్ కడపలో; పి. డబ్ల్యు. డి. ధవళేశ్వరంలో; హైకోర్టు గుంటూరులో గాని, బెజవాడలోగాని; రాజధాని, సెక్రెటేరియట్, విద్యాబోర్డు, శాసనసభ, మంత్రివర్గం నెల్లూరులో వుండాలని), చెప్తూ, శాశ్వత రాజధాని నిర్ణయంలో నెల్లూరుకున్న ప్రత్యేకావకాశాలు, సౌకర్యాలనుగూర్చి వివరించారు.

వెంకటగిరిలో వాంఛూ కారుపై రాళ్లు!

ఆంధ్రదేశంలో మరెచ్చటా కలుగని విపరీత అనుభవం వాంఛూకు నెల్లూరుజిల్లాలో కలిగింది. విభజనకు సంబంధించి, యథార్థ పరిస్థితులను స్వయంగా దర్శించుటకు న్యాయమూర్తి సంచారంచేస్తే అన్నిచోట్లా, ఎప్పుడూ ఏదో ఒక కల్లోలం వుండే విజయవాడలో సైతం, ప్రశాంతంగా వినతులద్వారా తమతమ అభిప్రాయాలను ప్రజలు చెప్పుకుంటే, నెల్లూరులో మాత్రం ఆయన రైలుపెట్టెపై రాళ్లు రువ్వడం, ఆయన పోయినచోటంతా అసభ్యంగా ప్రవర్తించడం జరిగి, నెల్లూరుకు ఎన్నడూ లేని చెడ్డపేరు సంపాదించిపెట్టారు.

నెల్లూరునుంచి, వాంఛూ 25 తేది మధ్యాహ్నం నెల్లూరునుండి తిరుపతికిపోతుండగా, వెంకటగిరి సమీపంలో శాసనసభ్యుడు వెంకటస్వామిరెడ్డి వాంఛూను పుష్పమాలాలంకృతుణ్ణిచేసి, ఒక నివేదిక సమర్పించి, వెంకటగిరి చూడవలసిందిగా కోరారని, ఆయన రాలేనన్నారని, యిదిజరిగేలోపల కొందరు వాంఛూ కారుకున్న నంబరు ప్లేటును పీకివేశారని, యర్రజెండాలతో కమ్యూనిస్టులు విజయవాడ కావాలని పెద్దగా నినాదాలుచేశారని, పోలీస్ లాఠీఛార్జికూడా చేయవలసివచ్చిందని. కార్లు కదలిపోయినతర్వాత కార్లపై రాళ్లు రువ్వారని, డి. వై. యస్. పి. గారు బాగా దెబ్బతిన్నారని పోలీస్ వ్యాన్ నిలువగా జనం చెల్లాచెదరైపోయారని తెలుస్తున్నది. దీనికంతా కమ్యూనిస్టుల ప్రోద్బలమే కారణమట. డి.వై.యస్.పి. పై వుమ్మికూడా వేశారట. స్థానిక పోలీస్ ఎలాటి ప్రయత్నం పెట్టుకోలేదు.

—మా ప్రత్యేక విలేకరి.

అవి - ఇవి

హరిజన బాలికా హాస్టల్, మహాత్మాగాంధీ స్మారకభవన నిర్మాణసహాయార్థం సినిమా తారలచే నాటక ప్రదర్శనములు జరుగునని, త్వరలో నిర్ణయించగలమని అల్లాడి అన్నపూర్ణమ్మ గారు తెలుపుతున్నారు.

చోరగ్రస్తమైయుండిన మంత్రి విశ్వనాథంగారి సైకిలు, అక్కడే దొరికింది.

త్యాగరాజోత్సవాలు:- 21 తేది నుంచి 26 తేదివరకు, త్యాగరాజోత్సవాలు రామకృష్ణ సమాజంవారు మామూలుకంటె యీ సంవత్సరం మెండుగ విజయోత్సవముగ జరిపిరి. ముఖ్యముగ యస్. కృష్ణమూర్తి, గానసరస్వతి గారల పాట, నారాయణరావుగారి వీణ మరింత మెచ్చుకోతగింది. మన యింపీరియల్ బ్యాంకు ఏజంటు కుమార్తె శ్రీ పి. వి. సుబ్బలక్ష్మిగారు శ్రావ్యముగా పాడి ముద్దుగొలిపినది. తన పైకటి చెట్టు ముందుకెన్నో గుర్తింపుకే అవకాశము గానున్నది.

వాంఛూ ఆగమనం:- కలెక్టరాఫీసులో విజ్ఞప్తులు సమర్పించుటలో యేర్పాట్లేమి చక్కగా చేయలేదు. ముందు జిల్లా కాంగ్రెసు కార్యాలయ మునిసిపాలిటీ ప్రెసిడెంటు యితరులకు అవకాశం యిచ్చివుండవలసింది. ఛెర్మన్ అక్కడకే ఆత్మ వనకూడ తెలిపినారు. టవున్‌లో వున్న యిండ్ల వసతులుగాని, యితర సందర్భాలుగాని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మున్సిపల్ ఛైర్మన్ గారితో సంప్రదించివుంటే యేయే బంగళాలు యేయే వసతులు యెక్కడెక్కడవుండేది వాంఛూకు చూపడానికి అవకాశముండేది. అట్లా చేయనందువల్ల వాంఛూకు సమగ్రపరిశీలనకు అవకాశం లేకుండాపోయింది. వెంకటగిరిలోని బంగళాలన్నీ చూపివుండవలసినది.

కమ్యూనిస్టులు రైలువద్దగాని, కలెక్టరాఫీసు వద్దగాని చేసిన చర్యలు గర్హనీయమైనవి. వెంకటగిరి దుశ్చర్యలకుకూడ కమ్యూనిస్టులే కారకులని వింటున్నాము. వాంఛూ ఆగమన సందర్భంలో ఆంధ్రదేశమంతటా నెమ్మదిగా జరిగిపోయినది. ఒక్క నెల్లూరులోమాత్రమే

● తరువాత 6 వ పేజీలో

'పాలేరు' గూడుపుఠాణి!

[ట్రంకుఫోనులో మా మద్రాసు సినీవిలేకరి]

టి. వి. ప్రొడక్షన్సు 'పాలేరు' చిత్రం పూర్తికావస్తున్న యీ సమయంలో కవి, దర్శకుడు అయిన గోపీచంద్‌ను దానినుండి తొలగించి, డైరెక్టరుగా [illegible] ను, కవిగా సదాశివబ్రహ్మంను నియమించు కున్నారట. ఈ గూడుపుఠాణీ వివరాలు వచ్చేవారం.

ఎవరెస్ట్ ఆస్ బెస్టాస్

సిమెంట్ బిగ్‌సిక్సు మరియు ట్రాఫర్డు రేకులు - సాదారేకులు, పైపులు మొదలగునవి కంపెనీలిస్టు ధరలకు విక్రయించబడును.

పరుచూరు సుబ్రమణ్యాం,
స్టాకిస్టు — ఆస్ బెస్టాస్ సిమెంట్ లిమిటెడ్,
టెలిఫోన్ నెం. 2. ట్రంకురోడ్డు — నెల్లూరు.

అలసిపకుడు! — త్వరపడుడు!!

సంతోషవార్త

★ ★ ★ ★

రాబోవు వివాహముహూర్తములకుగాను క్రొత్తక్రొత్తరకములు లెక్కకుమించి వచ్చివున్నవి — ఒక్కసారి దయచేయండి.

మా వద్ద

మీకు కావలసిన బెంగుళూరు - ఆరణి - కంచివరము - పట్టు చీరెల రకాలు, కోయంబత్తూరు - మధుర - వరయూరువగైరా నూలు చీరెలు; క్రేపు - జార్జెటు - లినన్ - సిల్కు చీరెలు; జాకెట్టు రకములు కొత్తగా వచ్చిన సరుకులు పెండ్లిండ్లకుగాను ప్రత్యేకముగా తగ్గింపుధరలకుతెప్పించి విక్రయించుచున్నాము.

యింకా

మిల్లు చీరెలు - ధోవతులు - వాయిల్సు - గ్లాస్కో మిల్లు లుంగీ - షర్టింగులు - కోటింగులు సరసమైన ధరలకు మావద్ద లభించు నని తెలుపుటకు సంతసించు చున్నాము.

★ నాణ్యమునకు - నమ్మకమునకు గ్యారంటీ ★

రాయవరపు శంకరయ్య & సన్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు

ఇండియన్ మెడికల్ కాలేజి తెలుగు విద్యార్థిసమితి రజతోత్సవ డ్యాక్యుమెంటరీ!

మార్చి 24, 25 తేదీలలో హైదరాబాద్‌లో మెడికల్ విద్యార్థులందరి సమావేశం జరుగనున్నది. ఈ సమావేశానికి దేశంలోని వివిధ రాష్ట్రాలనుండి ప్రతినిధులు వస్తారు. ఈ సమావేశంలో ఇండియన్ మెడికల్ కాలేజి తెలుగు విద్యార్థి సమితి రజతోత్సవ డ్యాక్యుమెంటరీ చిత్రాన్ని ప్రదర్శిస్తారు.

ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకులు వి. యస్. రెడ్డి ఎడ్యాన్ చేస్తున్నారు. టి. ఆర్. రుషీకుమార్ దీనికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం ఇంకా పూర్తి కాకముందే ఇండియన్ మెడికల్ కాలేజి తెలుగు విద్యార్థి సమితి రజతోత్సవ డ్యాక్యుమెంటరీ చిత్రం అని ప్రకటించడం ఆశ్చర్యంగా ఉన్నదా? ఈ చిత్రం పూర్తి కాకముందే ఇంత ప్రచారం ఎందుకు చేస్తున్నారు? అని మీరు అడగవచ్చు. ఈ ప్రశ్నలకు సమాధానం ఈ చిత్రం పూర్తి అయిన తరువాత మీకు తెలుస్తుంది.

ఈ చిత్రం ఇండియన్ మెడికల్ కాలేజి తెలుగు విద్యార్థి సమితి రజతోత్సవ డ్యాక్యుమెంటరీ చిత్రం. ఈ సమితి ఏర్పడి 25 సంవత్సరాలు అయింది. ఈ 25 సంవత్సరాలలో ఈ సమితి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించింది. ఎంతో మంది విద్యార్థులు ఈ సమితి ద్వారా ఎన్నో సేవలు చేశారు. ఈ సమితి ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఎన్నో ఉపకార వేతనాలు పొందారు. ఈ సమితి ద్వారా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సమితి ద్వారా ఎన్నో సాహిత్య సభలు జరిగాయి. ఈ సమితి ద్వారా ఎన్నో ప్రచురణలు వెలువడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈ సమితి ద్వారా ఎన్నో ఉద్యమాలు జరిగాయి. ఈ సమితి ద్వారా ఎన్నో ఉత్సవాలు జరిగాయి. ఈ సమితి ద్వారా ఎన్నో ఆటలు జరిగాయి. ఈ సమితి ద్వారా ఎన్నో పాటలు పాడబడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో ఉపన్యాసాలు ఇవ్వబడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో ఆనందాలు పొందబడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో అనుభవాలు పొందబడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో జ్ఞాపకాలు ఏర్పడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో స్నేహాలు ఏర్పడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో బంధాలు ఏర్పడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో అనుబంధాలు ఏర్పడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో ఆత్మీయతలు ఏర్పడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో ఆప్యాయతలు ఏర్పడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో అనురాగాలు ఏర్పడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో ఆదరణలు ఏర్పడ్డాయి. ఈ సమితి ద్వారా ఎన్నో ఆత్మీయత

అడ్రసు మార్పు

సాయిబాబా స్టోర్సు

ఉనేచర్పున్పరిటు – వార్పిపదిలర్పు

ట్రంకురోడ్డునుండి

16/69 సుపేదారుపేట రోడ్డుకు

డాక్టరు పుష్కశరావుగారి డిస్పెన్సరీ ఎదుటకు

మార్చబడినది

టెండరు నోటీసు

గూడూరు సహకార గృహనిర్మాణ సంఘం తాలూకు కట్టడములకుగాను కావలసిన సామానులు:- (1) కాల్చిన యిటుకలు (2) ముక్కరాయి [గ్యాల్స్] $1\frac{1}{2}$ అంగుళములైజు (3) పొడిసున్నము (4) యిసుక (5) ఫ్లాట్ టైల్సు (6) గట్టిరంగు ముక్కరాయి [గ్రానైట్] $\frac{3}{4}$" మొదలు $\frac{1}{2}$" వరకు (7) కలపసామగ్రి వగైరా సప్లయి చేయుటకుగాను నిర్ణీతమైన ఫారముల మీద సీలుచేసిన టెండర్లు సెక్రెటరిగారి పేర 15-2-1953 తేది ఉదయం 9 గంటల లోపల అందునట్లు పంపవలెను. టెండరు వివరములు, అప్లికేషన్‌ఫారములు వగైరా ప్రతి ఒకటిమునకు రు 5-0-0 లు ఖరీదు చొప్పున చెల్లించి ఆఫీసు పనిచేయు కాలంలో తీసుకొనవచ్చును. టెండరు ఫారము ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

గూడూరు, నెల్లూరుజిల్లా. —ఆ. వి. నరసారెడ్డి, అధ్యక్షుడు.

IN THE COURT OF THE PRINCIPAL SUBORDINATE JUDGE CHITTORE

E. P. No. 138 of 52 Madras.

City Civil Court O. S. No. 745 of 40 and E. A. No. 252 of 52.

M. Seshachalam Chetty

---Petitioner - (Plaintiff D. H.)

Palayagar Chengamanayanam Varu (died) by L. R. S. Subbamma, Minor Rajasekhara Nayanimvaru

---Respondents - Defendents J. D. S.

Residing at Nagari Chittore Dt. Take notice that the above exicution petition for adding you as L. R; S. of deseased Chengamanayanim Varu and proceed with further execution and also to appoint a court guardian for the minor stands posted to 4-2-1953 for appearence.

—P. R. Sreenivasa Chari,

Advocate for Petitioner.

రేపల్లె డి॥ ము॥ కోర్టులో

O. S. 74 of 1951. E. P. 373 of 1952.

పొలిశెట్టి నాగయ్య ... —వాది.

(1) చిర్పాల వెంకటేశు (3) చిర్పాల మంత్రయ్య ... —ప్రతివాదులు.

ప్రతివాదులకు తాలూకు జప్తు చేయబడ్డ దాఖలా ఆస్తి వేలమునకు తెమ్ముచుండగా 1, 3 ప్రతివాదులకు సేలునోటీసు - రూలునోటీసులు నిమిత్తం 6-2-1953 తేదీకి వాయిదా వేసినారు. గనుక వాయిదాలోపల ఉగాది 10 గం॥కు 1, 3 ప్రతివాదులు కోర్టువారిదమునకు హాజరై అభ్యంతరములున్న తెలుపుకొనవలెను.

—వస్సెపల్లి శ్రీరాములు పంతులు, వాదితరపు వకీలు.

నపుంసకతైలం

అంగవరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతిచెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/- లు. వి. పి. రూ 1-0-0.

గర్భనిరోధిని

ఆశేక వేలమందిచే వాడబడి, నమ్మకంగా గుణం యిచ్చినదని నిర్ధారణ అయినమందు. సంతాననిరోధమునకు ప్రభుత్వంవారుకూడా ప్రచారము చేయుచున్నారు. శరీరారోగ్యమునకు ఏమాత్రం భంగంలేని 48 సం॥రములు ప్రఖ్యాతిగలమందు. స్త్రీలు బహిష్టుసమయములో సేవించిన ఇకమీదట గర్భమురాదు. 1 సీసా రు 10/- లు. వి. పి. ఖర్చు రు 1/-. కావలసినవారు రు 1/- ముందుగా పంపేది.

డాక్టర్ రత్నం నన్ను మెడికల్‌హాల్, మలక్‌పేటబిల్డింగ్సు, హైద్రాబాదు (దక్కన్)

అందాన్ని—ఆనందాన్ని

రెంటినీ యివ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు

నగలవర్తకులు

చిన్నబజారు — నెల్లూరు

ఇంపీరియల్ బ్యాంకిలో చోరీ

నెల్లూరు ఇంపీరియల్ బ్యాంకిలో నిన్న (29 తేది, 11.30 గంటలప్రాంతము నకిరి యీ సెక్రెటరీలు బంకు కుసేజరు చేస్ ఇబ్రహీం డబ్బునకట్టలో గా, ఒక వ్యక్తి చిల్లర అడిగాడట ఇబ్రహీం ప్రక్కకు చూచేటప్పటికి ఆ వ్యక్తి రూ 2320 లుగల ఆ పంచిని ఎత్తుకొని పరుగెత్తగా, తరిమి బ్యాంకి ఆవరణంలోనే పట్టుకున్నారు. అతని పేరు రామచంద్ర అని, కలకత్తావాసి అని తెలుస్తున్నది.

నెల్లూరు ముచ్చట్లు

(3 వ పేజీ కొరవ)

యీ దౌర్జన్యకాండ జరగడం యేమాత్రం సహించరానిది కాదు. ఈ దౌర్జన్య చర్యలు అరిందిరా రేడియోద్వారా భారతదేశానికంతటికి వినిపించడం నెల్లూరు ప్రతిష్టకు భంగకరమైనది.

మొన్న సాంఘూ రాక సందర్భంలో నెల్లూరులో జరిగిన అన్ని విషయాలను పరిశీలిస్తే కాంగ్రెసువారికేమీ హాని కలుగుటలేదని కనపించినది.

♦ ♦ ♦

సహకారు:- నెల్లూరు సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకు సెక్రెటరి శ్రీ. వరదాచారిగారు యిప్పుడు పనిచేస్తున్నారు. రిటైరు కావలసి వుండగా ఒక సంవత్సరం వ్యవధియున్నదట. ఈ లోకల కోరిక ఫీదర్యానిమిత్తం శ్రీ. రామకృష్ణారెడ్డిగారిని అసిస్టాంటు సెక్రెటరిగా నియమించినారు. ఇంతవరకే సహకరణ. ఇకముందూ మంచివారికే అభిప్రాయాన్ని సూర్పు మాత్రం సహకరణయేమీలేదు.

♦ ♦ ♦

రిపబ్లిక్‌దినం:- 26 తేది రిపబ్లిక్ దినముగాను పోలీసు పేరేడు చక్కగా జరిగింది. కాంగ్రెసు అధ్యర్యాన సభ జరిగి రిపబ్లిక్ ప్రాధాన్యతనుగూర్చి పలువురు మాట్లాడింది.

♦ ♦ ♦

ఉ పు కా లో క ల రా:- 1-1-53 నుండి 24-1-53 వరకు 18 మందికి తగిలినది. 6 గురు మరణించారు. 4862 మందికి టీకాలిమందు వేయబడింది.

♦ ♦ ♦

జిల్లాలో కలరా:- 24 తేదితో అంతమయిన వారంలో 5 తాలూకాలలో 26 మందికి తగిలినది. 17 మంది చనిపోయినారు. ఇందులో పొదిలిలో నూ, కనిగిరిలోను హెచ్చుగాఉన్నట్లు తెలుస్తున్నది.

♦ ♦ ♦

కేశా ల పట్టాభిరామిరెడ్డి వర్ధంతి: కవాన్న కేవుడదగు కేశాల పట్టాభిరామిరెడ్డిగారి వర్ధంతి యీ మధ్య ప్రొగ్రెసివ్ యూనియన్ వారు జరపడం మెచ్చుకోదగింది. పుష్య మొంతి రాతిలో యున తిరుగ్యాత గూడదే వాసన గుబాళిస్తున్నట్లు పట్టాభిరామిరెడ్డి విలంగమునైన తిర్యాక్ కూడ వారి ధర్మపత్ని కుమారమ్మగారు వారి జ్ఞాపకార్థం రచిస్తున్న పుష్పాంజలిగా సమర్పించ దగినది.

♦ ♦ ♦

ముంజు శంకరంగారు:- మన మద్రాసు ప్రాంత శాసనసభ్యులైన ముంజు వెంగన్న తమ్ముడున్ను, వికెట్ బల్లిచేతన్ను అధిపతిన్ని అయిన ముంజు శంకరం బి. ఏ. గారు రంగనాథస్వామి దేవాలయ ట్రస్టీగా నియమింపబడినారట.

వెంగన్నగారికున్నన్ని కమిటీల్లో సభ్యత్వం అచిరకాలంలో ప్రాప్తించుగాకయని ఆశీర్వదిస్తున్నాము.

♦ ♦ ♦

పెట్లోరావు:- 25 తేది, పెట్లో దేవాలయానికి దేనుకపశీల్ప స్నానం చేస్తూ, దేవుడెంగలి అనే 23 సంవత్సరాల క్రైస్తవ యువకుడు, మునిగి చనిపోయాడు. శవం 27 తేది తేలగా కంటా యితీగా వించబడింది.

♦ ♦ ♦

పురందరదాసు గానసభవారి యాజమాన్యమున పురందరదాసువారి 5-వ వార్షిక ఆరాధన మహోత్సవములు నెల్లూరు పర్యటెంటు ఫంబాక్షులో ఈ నెల 15,16, 17 తేదీల్లో ఘనముగా జరిగినవి. ఎందరో గానకళారాధకులు విశ్వేశ కార్యక్రమము అద్భుతంగా నిర్వహించిరి.

♦ ♦ ♦

నిన్న రంగదీసుకీలో విపరీతంగా టెంకాయలు పగులుతుండినవి. ఏమిటాని విచారించబోతే రైల్వేక్రీడకుర్దులో ఫంచే ప్రయాణించి పోలీసుస్టేషన్ అక్కడనుండి తరిద్దానిమిట్టకు పోతున్నదనే సంబరంతో కొబ్బరి కాయలు కొట్టడం అనిపించింది.

యీ మార్క్యార్త వినేటప్పటికి నెల్లూరు కల్లీ కంతా నిర్ఘాంతపోయింది. ప్రక్క పోలీసుస్టేషన్ ఫంటేనే నిభాయించలేకున్నామే! ఆ కాస్త పోతే ఇక దిక్కెవరున్నదిరాబాబో! అని.

చివరనిమిషంలో మంత్రోవహార్త అందింది. అది నిజమైతే బాగుండేదన్నట్లే! ఆ పోలీసుస్టేషన్ సంతపేటలో దొప్పూరు నారాయణరెడ్డిగారి యింట్లో పెడతారని. ప్రతిశేమురా దేముడా!

♦ ♦ ♦

కేవరూరు పారిశ్రంద్రారెడ్డిగారి కర్మక్రియలు జరిగినవి. ఈ సందర్భంలోనే వారి పేర యేదైనా శాశ్వత ధర్మనిధియం స్థాపించడం మంచిదిగదా అని ప్రస్తావించగా అట్టి సంకల్పమున్నదనియూ త్వరలోనే జరగవచ్చునవియూ వారి పురుషులు చెప్పిరి. త్వరగా చేయవల సినదనియు, చేయదలచుకున్న కార్యక్రమం ప్రకటించవలసినదనియు వారి కుటుంబాన్ని కోరుచున్నాము. —

More & More

PEOPLE BUY

PLATO

REGD.

PLATO FOUNTAIN PEN No. 66

The pen of the day

M. P. P. I. LTD. BOMBAY 4

పెళ్లికార్యములకు

ప్రత్యేకంగా సిల్కు - చేనేత - పుల్లు - మిల్లు అన్ని రకములలోను వేరి కోరినరకాలు తెప్పించాము, మీ ఆనందమునకు కొరత లేకుండా వేరుకొనవచ్చును మీ రాకకు నిరీక్షించు

లక్ష్మీ స్టోర్సు

చిన్నబజారు — నెల్లూరు

ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములకు

చింతలూరువారి

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

ట్రంకురోడ్డు — నెల్లూరు.

సాహిత్యగోష్ఠి

పరిదానమా? పరిధానమా?

వాగ్గేయ కారుడగు శ్రీ పట్నం సుబ్రహ్మణ్యయ్య బిల్హరికీర్తనమున సాహిత్యమిట్లున్నది

బిల్హరి: మిశ్రజాతిఝంపె
పరిధానమిచ్చితే – పాలింతు వేమొ
పరమపురుష, శ్రీపతి నాపై నీకు
కరుణ గల్గియున్న కారణమేమయ్యా.
1 రొక్కమిచ్చుటకు నే – చుక్కంటి చెలిగాను
2. చక్కని చెలినిబడగ జనకరాజును గాను,
3 మిక్కిలి సైన్యమిచ్చి ఋక్షేంద్రుడను గాను
అక్కటా నెంటుగల్గు ఆదికెంపేల నీకు.

ఇందలి తొలిపదము 'పరిదానమా' లేక పరిధానమా? రెండును సంస్కృతపదములే. కర్త ఆంధ్రసంస్కృతములందు పాండిత్య ప్రతిభగల వారు, భక్తుడు, సంగీతవేత్త, కీర్తన పరిణామ

శ్రీ ఎల్. ఎస్. కృష్ణమూర్తి
ఎం. ఏ., బి. యల్.

మున సంగీతపు 'నిరవులకు' తావిచ్చుటయేగాక, అర్థస్ఫురణము, వైశాల్య భావగుంభనమును చేయుటలో, వాగ్గేయకారుని వాగ్వైభవము ప్రకటితమైనది.

పరిదానము

వినిమయము. అనగా వొకవస్తువునిచ్చి దానికి బదులు మరియొకదానిని తీసికొనుట. చరణములందలి 2, 3 గీతములు రామాయణ కథాంశ సూచకములు. ప్రథమచరణము తన కళ్యాణమునకు పూర్వము కుబేరునివద్ద వివాహపు ఖర్చులకుగాను శ్రీనివాసులు అప్పుతీసికొనిన సంవిధానమును సూచించును. ఈకీర్తన ప్రబంధము, ఆస్వామికే అంకితము.

రెండవ చరణమున శ్రీరామావతారమున, విష్ణువు జనకరాజు జామాతయై, సీతాదేవిని జాయగా స్వీకరించిన కథాంశము వివరింపబడుచున్నది.

మూడవ చరణమున అభార్యుడు దుర్నీతిపరుడగు పౌలస్త్యుడు అపహరింపగా అతనితో పోరి జయించుటకు సైన్యదానముచేసిన సుగ్రీవుని స్మరణయున్నది.

సూక్ష్మార్థము

మొదటి చరణమునందు గూఢముగా ధనేశ్వరుని స్నేహమున్నను ధూర్తునకు కృతాన్వాటికాపరిరక్షణము తప్పలేదని సూచన. రెండవ చరణమున కర్మయోగిరాజైన జనకరాజుస్మరణ యున్నది. ప్రవృత్తిమార్గావలంబియయ్యును నిష్కాముడివిగా కాలము గడపిన దిట్ట - జనకుడు.

సైన్యదానమునిచ్చి లంకపై దాడి చేసిన భక్తుడు సుగ్రీవుడు. ఇది మూడవచరణార్థము.

మానవుడు ఈ మూడింటి కన్న తక్కువవాడు కాని పరమేశ్వరుని కరుణకు పాత్రుడుగాడని ధ్వనిగ అర్థమగుచున్నది.

పల్లవి, అనుపల్లవినిపూర్తి పరిశీలన.

తెనుగు భాగవతమున, కుచేలుని కథలో, ఆ దరిద్రబ్రాహ్మణుడు ద్వారకానగరాభిముఖుడై పోవుచు తనలో నిట్లు తర్కించుకొనెను.

"ద్వారకా నగరంబు చేరితిబో త్తను
భానురాంశుపుర వాసిరైన
యక్షుందరికాపు నఘుకొలుపు వెల్లంగ
ధర్మింపగలను కద్వారపాలు
రెక్కడిచిపుచ్చిర వింతెల వచ్చితని
యడ్డపెట్టిర నఘుడు వారి
కేమైన బరిదానమిచ్చి చొచ్చెదనన్న
మోహింప వద్ద కూర్చుండ నేను
ఏవ భాగ్య మబని దయార్ద్రదృష్టి
గాక కలపోయగా నొందుగలదె యాశేం
దేల నన్ను నుపేక్షించు నేటిమాట
లనుచు నా ద్వారకాపుర మరడుసొచ్చి"
భాగ ౧౦ ఆ 976

ద్వారకానగర ద్వారపాలకుల 'పరిదాన' స్వీకార ప్రశంస వ్యాసభాగవతమున పోతనభాగవతమున లేదు. కాని తెనుగు భాగవత పూరణ కాలమునందే ఈ యుత్కోచ దానప్రసక్తి యుండవలయునని తెలియుచున్నది. ఈనాటికిని ఆ సంప్రదాయమును మనం కాపాడుచున్నాము. ఈ అల్పదానముచే భక్తుడు పరమేశ్వరుని దయార్ద్రదృష్టి సంపాదింపగలడా? లేక గుప్పెడటుకుల వినిమయముచేసి సకలైశ్వర్యముల సంపాదింపవచ్చునా?

పరిదానమనిన భక్తియని, లంచమనియు నిఘంటువులు చెప్పుచున్నవి, గాని ప్రకృతమున 'ఇచ్చితే' పొందుననుటచే, పరిదానమన్న వినిమయమనుటచే, కుచేలుని పిడికెడటుకుల ప్రశంస అర్థమును సూచించుచున్నది. అప్పనుక తండులములు ముష్టిమాత్రమైనను, అవి తెచ్చిన కుచేలుని భక్తిశ్రద్ధలు మహోన్నతములు. శ్రద్ధాభక్తులున్న దానుని పై కనకవర్షము తప్పక కురియును. అందుచే అనుపల్లవియందు 'శ్రీపతి'యని సంబోధన మున్నది. ఇచ్చుటకు పద్మ లక్ష్మియున్నది. పరమపురుష డగుటచే, వదాన్యశేఖరు డనుట తేటతెల్లము.

పరిధానము

వస్త్రమని, పైవేసికొను పుటములనియు, ధరించు వస్త్రవిశేషమని ఆప్తాచార్యుని అర్థవివరణము.

శ్రీనివాసులకేమి అవసరమేమి? ఎవరైన ఇచ్చిరా? ఇచ్చినంతనే వారు పాలింపబడిరా?

వస్త్రము, అందులోని వస్త్రమును విడనాడుట, సిగ్గును విడచుట కాదా? కాని సిగ్గు 'నాకేమేటు'నకొను వారికేగదా. 'నేను' అను మమత వీడినవారే, పరిధానమును విడనాడుదురు. వెంటనే పరమేశ్వరుని పరిపాలనా ప్రమమున కర్హులగుదురు. అట్లు పరిధానములనిచ్చి గోపికలు గోపాలకునిచే పరిపాలింపబడిరి. అందుకే అనుపల్లవియందు 'పరమపురుష' ఉత్తముడగు పురుషుడాయని సంబోధనము. శ్రీకృష్ణుడు వ్రజస్త్రీలకు పరమవల్లభుడు. గొల్లవనితలపాలిటి విటరాయడు. తమగుడ్డలనిచ్చి శ్రీపతిని వారిసొమ్ము చేసికొనిరి. ఈ గోపికలు. బిల్హరిరాగ సంగీతవిన్యాసమున పరిదానమైనను పరిధానమైనను అర్థస్ఖలనము చెందదు.

భవభూతిమహర్షి:—
"లౌకికానాం హి సాధూనామర్థం
వాగనువర్తతే
ఋషీణాం పునరాద్యానాం
వాచమర్థోనుధావతి."
ఉ: I

సామాన్యులు ప్రార్థనము ముందుగా చేసి గాని వాక్కుల పల్కుదురు. ఋషులు పల్కుల నుచ్చరింతురు. అర్థము ఆపదముల వెంబడించును.

కాకర్ల
కామాక్షమ్మగారి పక్షవాతనివారణిడిపో
మా "భుజశక్తివర్ధనిమాత్రలు" (రిజిస్టర్డు) పక్షవాతం, దద్రివాతం, చర్మ తిమ్మిర్లను శీఘ్రముగా గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో లేబిల్ మార్కు గల సీసాలనే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింకను వివరములకు వ్రాయుడు—
ఒక వారంకు ఔషదము రు 7-0-0 లు ప్యాకింగ్ పోస్టేజి వేరు.
"ఆయుర్వేదరత్న" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య,
పక్షవాతనివారిణి (రిజిస్టర్డు) ఆయుర్వేదప్రాక్టీషనరు - 222 కాకర్లవారివీధి - నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)
పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.
డాక్టరు పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోను నెం 85254 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల వీధి – కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరుకును

రక్తవృద్ధికి
పుష్టత్వమునకు
నరముల
బ్లడ్-టోన్
దివ్యరసాయనము


రక్తమును
శుభ్రపరచి
బలమును,
ధాతుపుష్టిని
కలిగించును.
8 ఔన్సుల సీసా
రు 3—4—0 లు
మోడర్న్ ఫార్మసీ
బెజవాడ

జమిందారీ రద్దుచట్టం
(సవరణలుగల చట్టంతో కలిపి)
హైకోర్టు అడ్వకేటు: శ్రీ ఆర్. వెంకట సుబ్బారావుగారి వ్యాఖ్యానంతోటి.
వెల: రు 1—0—0. పోస్టేజి వేరు.
జమీన్ రైతు – నెల్లూరు.

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

శూలహరిణి


కుష్టు - బొల్లి
సుఖరోగాది చికిత్సాసిపుణులు
రెడ్డి & కో., [రిజిస్టర్డు]
H.O. గోపాలపురం-(తూర్పుగోదావరిజిల్లా)
బ్రాంచి :- కాపువీధి–నెల్లూరు


శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్పాశ్రమము — నెల్లూరు.

సిమెంటు రేకులు
మావద్ద సిమెంటు డోరియారేకులు - సాదారేకులు
సరసమైనధరలకు దొరకును.
—వాకిచర్ల వీరయ్య, సంతపేట - నెల్లూరు.

నెల్లూరులో శ్రీ వాంఛూ

(మొదటిపేజీ తరువాయి)

తరచడం అభిలషణీయం కాదని, దానివల్ల ఈ సమస్యా పరిష్కారానికి వుమ్మడి రాజధాని, వుమ్మడి హైకోర్టు, వుమ్మడి గవర్నరే మార్గమని, యిది రాయలసీమ నెల్లూరు జిల్లలను సంతృప్తి పరచగలదని మున్సిపల్ కౌన్సిల్ వెలిబుచ్చింది.

విశాలాంధ్ర ఏర్పడి, అన్ని తెలుగు ప్రాంతాలు ఏకమైనకేగాక, యితర భాషారాష్ట్రాల నిర్మాణానికి దాని ఫలితాలు ఆధారంగా తీసుకోడానికి వీలని నివేదికలో స్పష్టపరచబడింది.

కేంద్రం ఆదుకోవాలి!

జిల్లా కాంగ్రెసుకమిటీ నివేదికను శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు సమర్పించారు.

అందులో ముఖ్యముగా రెండువిషయాలు నొక్కిచెప్పబడ్డాయి. ఆంధ్రరాష్ట్రం ఆర్థికస్థితి, మద్రాసునగరవిషయం.

రాయలసీమ, నెల్లూరు క్షామ ప్రాంతాలను రక్షించగల సిద్ధేశ్వరం ప్రాజెక్టులాంటి పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం, కేంద్రప్రభుత్వ సహాయంతో, ఆంధ్రరాష్ట్ర అవతరణతో జరగనిదే, ఆ రాష్ట్రం ఆంధ్రులకు ఎంతమాత్రం అంగీకారము కాదని స్పష్టపరచబడింది.

బడ్జెట్‌ను సరిపెట్టుకోవడమే ప్రస్తుతంలో రాష్ట్రంచేసుకోగలదని, ఆలోచనలోవున్న ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ స్కీములు పూర్తయ్యె, వాటి నుండి ఆదాయంవచ్చేవరకు అంతకంటేఎక్కువ ఆశించలేమని, వ్యవసాయ ఆదాయం పన్నులాంటివి తప్ప అధికమైన పన్నులభారాన్ని ప్రజలు భరించేస్థితిలో లేరని, పారిశ్రామికంగా యింతకాలంనుండి విస్మరించబడ్డ ఆంధ్రదేశానికి ఒరిస్సా, రాజస్థాన్, సింధురాష్ట్రాలకు చేస్తుండిన విధంగా, కేంద్రం సబ్సిడీలు, ఋణాలు, విరాళాలరూపకంగా సహాయపడాలనికోరారు.

ఇన్కంటాక్సురివిన్యూలో భాగం రావాలని, ఎక్సయిజు ఆదాయమంతా ఆంధ్రరాష్ట్రానికి 20 సంవత్సరాలవరకు ప్రత్యేకించాలని, ఆంధ్రదేశంలోని రేవుపట్టణాలను అభివృద్ధిపరచాలని జిల్లా కాంగ్రెసుకమిటీ కోరింది.

రాష్ట్ర ఆర్థికస్థితి చక్కబరచుకునేందుకు మద్యనిషేధాన్ని రద్దుపరచుటకు ఎన్నటికి అంగీకరించముఅని నివేదికలో ఉద్ఘాటించారు.

మద్రాసువిషయంలో కేంద్ర ప్రభుత్వము, తమిళ్ పాలకులు అనుసరించిన విధానం అగౌరవము, దురభిమానము, పాక్షికము, ఆంధ్రుల పురోభివృద్ధికి గొడ్డలిపెట్టుగా వుంటినదని నివేదికలో వుల్లేఖించారు.

కేవలం ఒకపార్టీతత్వం కలదికాబట్టి జె. వి. పి. రిపోర్టును లెక్కలోకి తీసుకోబనిలేదని, సమయానుకూలము, అకాలోచితము, అన్యాయము అయి, తర్వాత అందులో ఒక సభ్యులైన సంజీవరెడ్డిగారిచే విమర్శించబడ్డ పార్టీ వర్కింగ్‌కమిటీ నిర్ణయాలకు ఎలాటి విలువ యివ్వవలసిన అవసరంలేదని అభిప్రాయంవెలిబుచ్చారు.

నెల్లూరుజిల్లాను మద్రాసు నగరాన్ని కలిపే పొన్నేరి, తిరువళ్లూరు తాలూకాలు తెలుగు మాట్లాడేభాగాలని, అవి ఆంధ్రలో చేర్చాలని, ఆంధ్రరాష్ట్రానికి, మిగిలిన మద్రాసురాష్ట్రానికి మద్రాసు శాశ్వతరాజధాని నగరం కావాలని స్పష్టంగా కోరబడింది.

వాంఛూ ప్రశ్నలు — సమాధానాలు

వాంఛూ, కాంగ్రెస్ రాయబారులన్ని కొన్ని ప్రశ్నలు వేయగా, వాటికి రాఘవయ్యగారు సమాధానాలిచ్చారట. వాటిలో ముఖ్యమైనవి దిగువయిస్తున్నాము.

ఆంధ్రరాష్ట్రం నిర్మాణం చేస్తున్నది. భాషారాష్ట్ర సిద్ధాంతంమీదగాదు, శ్రీరాములుగారి త్యాగం, బెజవాడ దోపిడీలవల్ల అని వాంఛూ అడగగా, రాఘవయ్యగారు దానికి సమాధానం చెప్తూ నెహ్రూగారు హైదరాబాద్‌లో కూడా అవిధంగా చెప్పలేదని, అలాచెప్పడం కేంద్ర ప్రభుత్వంపైన, నెహ్రూపైన నిందాన్ని ఆపాదించినట్లవుతుందని చెప్పగా, వాంఛూ సర్దుకొని పై కారణాలవల్ల రాష్ట్రం తొందరగా ఏర్పడుతున్నదని ఒప్పుకుంటారుగదా? అని అన్నాడట.

మద్రాసులో ఆంధ్రప్రభుత్వ కార్యాలయాల భవనాలకు బాడుగ చెల్లిస్తారాఅని వాంఛూ మరొకప్రశ్న వేయగా, మద్రాసుపై మాకు హక్కువున్నది. బాడుగచెల్లించే దుర్గతి మాకులేదు అని సమాధానం యిచ్చాడట.

అట్లయితే ఉభయరాష్ట్రంలో మీరెట్లా కాపిటల్ పెట్టుకుంటారు? అని వాంఛూ తిరిగా ప్రశ్నించాడట. మద్రాసు నెల్లూరుజిల్లా సరిహద్దు మధ్యవున్న తెలుగు మాట్లాడే ప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చితే, మద్రాసును ఏర్పరచవచ్చని రాఘవయ్యగారు సమాధానమిచ్చినట్టు తెలుస్తున్నది.

అవతలు, మీరు రాజీపడివుంటే సరే లేకుంటే మా తీర్పుకు మీరు ఒప్పుకోవాలిగదా అని వాంఛూ ప్రశ్నించారట. పెద్ద సమస్యలు ఎప్పుడూ రాజీగా పరిష్కారంకావని, పాకిస్థాన్ విషయం తెలిసిందేనని, ఇండియా ప్రభుత్వం తమచుట్టుకుట్లు వుండినందువల్ల మాకు సాధ్యంకాలేదని రాఘవయ్యగారు సమాధానమిచ్చినట్టు తెలుస్తున్నది.

పాకిస్థాన్ అంతర్జాతీయ ప్రశ్న అని వాంఛూ అడ్డు ప్రశ్న వేశాడట.

దానికి రాఘవయ్యగారు పాకిస్థాన్ అంతర్జాతీయ ప్రశ్నయితే, బొంబాయి విషయంలో మహారాష్ట్రులకు, గుజరాతీయులకు రాజీ అయిందా? అలాంటి సందర్భంలో మమ్మల్ని రాజీపడమనడం అసాధ్యంగాదా అట్లూ, తెలుగువారులో ఒక్క రొండువాడా? కాపిటల్ అనుమైందిలేదు, ఇండియా ప్రభుత్వం ఈ సమస్యను సక్రమంగా పరిష్కరించలేకపోతే, దానివల్ల కలిగే ఫలితాలన్నిటికి అదే బాధ్యత వహించవలసివస్తుంది అని సమాధానం యిచ్చారట.

ఆఫీసుల వికేంద్రీకరణం

నెల్లూరు వ్యాపారస్తులసంఘంవారి నివేదికను కార్యదర్శి కమతం శంకరం, శ్రీ కూరాలూరు శివరామయ్య సమర్పించారు.

మద్రాసును విభజించి ఒక భాగాన్ని ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని, అది సాధ్యంకాదు పట్టుదలతో వున్న చిక్కులను తొలగించి మరొక 20 సంవత్సరములవరకు ఆంధ్ర రాజధాని మద్రాసులో వుండనివ్వాలని, హైకోర్టు మాత్రం వెంటనే మద్రాసునుండి తరలించాలని, మద్రాసును 'సి' రాష్ట్రంగా చేయాలని, మద్రాసులోని భవనాలు సగరాలకు పరిహారం యివ్వాలని నివేదికలో తెలియజేశారు.

వివిధ శాఖలకు చెందిన కార్యాలయాలు

● తరువాత 3 వ పేజీలో



Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipperatuvari St. Nellore.